: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231



విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వుల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 27 | 11-04-2022 | పుటలు : 4




## ఏప్రిల్ 14
## డా.బీఆర్.అంబేద్కర్
## జయంతి శుభాకాంక్షలు!!

- నన్నయవాణి

### అంబేద్కర్ నామ నిర్వచనం

ఆంగ్లంలో AMBEDKAR నామానికి వచ్చే విలువలు, వాస్తవాలు....


**AM - Awakening Movement**
జన జాగృత చైతన్యోద్యమ సంకేతం!

**BE - Bonded Emancipator**
దాస్య శృంఖల విమోచక మనో ధైర్యం!

**DK - Democratic ken**
ప్రజాస్వామ్య పండితుడనే పరిపాటి!

**AR - Ambitious(Social)Reformer**
ప్రతిష్ఠాత్మక సంఘ సంస్కరణానికి ప్రతీక!

- డా.పరగటి వెంకటేశ్వర్లు
సహాయాచార్య, అనూర్.



## ఈస్టర్

పునరుత్థానమును,జీవమును నేనే!

# ఇండస్ట్రీయల్ ఆటోమేషన్‌తో నాణ్యత, ఉత్పత్తి పెరుగుతాయి

**06.04.22 (మీడియాసెల్)** ఇండస్ట్రీయల్ ఆటోమేషన్ తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఇండస్ట్రీయల్ ఆటోమేషన్ విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా నాణ్యత, ఉత్పత్తులు పెరుగుతాయని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్టుమెంటేషన్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో "ఇండస్ట్రీయల్ ఆటోమేషన్" అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ బుధవారం ప్రారంభమైంది. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. ఇండస్ట్రీయల్ ఆటోమేషన్ విధానం ద్వారా సంస్థలలో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తులను అందించడం, నాణ్యత ప్రమాణాలు పాటించడం, సమగ్రమైన ఉత్పత్తులను అందించడం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. యువత ఇండస్ట్రీయల్ ఆటోమేషన్ పై పట్టు సాధించాలని తెలియజేసారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్టుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు విద్యార్థుల సహకారంతో యూనివర్సిటీలో హామ్ రేడియో ను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఆర్.కె.ఆటోమేషన్ విశ్వవిద్యాలయంతో కలిసి పని చేస్తూ ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ, పార్ట్ టైమ్ జాబ్స్ వంటివి అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. తరువాత ఆర్.కె.ఆటోమేషన్ ఫౌండర్, సీనియర్ ఇంజనీర్ ఆర్.కృష్ణచైతన్య మాట్లాడుతూ ఇండస్ట్రీయల్ ఆటోమేషన్ విధానాలు ప్రస్తుత కాలంలో ఏ విధంగా దూసుకువెళు తున్నాయని, వాటి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇండస్ట్రీయల్ ఆటోమేషన్ లో ఉద్యోగ అవకాశాలను మార్గ నిర్దేశం చేసారు. అనంతరం నిర్వాహకులు అతిథులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, వర్క్ షాప్ కన్వీనర్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.డి.కిషోర్, కోకన్వీనర్స్ జె.హనుమంతు, డా.డి.శ్రీనివాసరావు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

# అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్‌పై పట్టు సాధించాలి

అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ ను ఉపయోగించుకోవడంపై విద్యార్థులు పట్టు సాధించి నిష్ణాతులు కావాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం "ఎ షార్ట్ టర్మ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఆన్ అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్" అనే అంశంపై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సాంకేతిక ప్రగతి ఎంతో అవసరమని అమెజాన్ క్లౌడ్ వంటి సేవలపై విద్యార్థులు పట్టు సాధించాలని తెలిపారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ ను ఎక్కువగా పరిశోధనలకు ఉపయోగిస్తున్నారని అన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ శిక్షణ తరగతులను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ప్రారంభించామని ఇంజనీరింగ్ విద్యార్థులంతా ఎంతో విలువైన ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ను ఉపయోగించుకొనే విధంగా ఇన్సిట్యూషన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, దానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. తద్వారా విద్యార్థులు, అధ్యాపకులు అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ పరిజ్ఞానాన్ని ఉపయోగుంచుకోవచ్చునని తెలియజేసారు. తరువాత ప్రధాన వక్తగా విచ్చేసిన ఎక్సెంచర్ కంపెనీలోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ పరిపాలనాధికారి ఆదిత్య సుందర్ మాట్లాడుతూ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తనకు గురువుగా చక్కని మార్గనిర్దేశం చేసారని, అన్ని విషయాలలో ప్రోత్సహిస్తూ తన అభివృద్ధికి ఎంతో సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. ఇతర దేశాలతో పోల్చితే భారతీయ విద్యార్థుల పరిజ్ఞానం ఎంతో మెరుగ్గా ఉంటుందని దానిని సమగ్రమైన విధానంలో ఉపయోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. క్లౌడ్ టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఆన్లైన్ లో శిక్షణ తరగతులు జరుగుతాయని శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి అమెజాన్ వెబ్ సర్వీసెస్ సర్టిఫెకెట్టును అందిస్తామన్నారు. అనంతరం నిర్వాహకులు అతిథులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, కన్వీనర్ విభాగాధిపతి డా.పి.వెంకటేశ్వరరావు, కోకన్వీనర్ పి.ఎస్.వి.డి.గాయత్రి, ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

### మంచి మాట

ఎవరైనా మన ముందు
ఎలా ఉన్నారన్నది నిజం కాదు
మన వెనకాల ఎలా
ఉన్నారన్నదే
వారి నిజ రూపం.!
నీతో మాట్లాడటం మానేసిన
ప్రతి ఒక్కరూ
నీ గురించి మాట్లాడటం
మొదలుపెడతారు..!

# సంపాదకీయం




## ధర్మ ప్రతిపాదకం

శ్రీమద్రామాయణం ఆదికావ్యం. దీనిని పెద్దలు అనేక కోణాల నుంచి దర్శించి తరించారు. వేదానికి ప్రతిరూపమని, మంత్ర పూతమని, గాయత్రీ మంత్రానికి కథారూపమని, వేదాంత తత్త్వ ప్రతిపాదకమని, రమ్యమైన కావ్యమని, ప్రతీకాత్మకమైన ఆఖ్యానమని....ఇలా అనేక రకాలుగా అభివర్ణించారు. రామాయణంలో తరచిన కొద్దీ అనేక విశేషాలు మనకు దృగ్గోచర మవుతాయి.

రామాయణ మహాకావ్యంలోని పాత్రలు సజీవమైనవి.సాధారణ మానవుల అనుభూతులను, ఆవేశాలను,ఆశ నిస్పృహలను ప్రదర్శిస్తాయి. శ్రీరాముడు మహా పరాక్రమవంతునిగా, ధర్మబద్ధునిగా, మానవ సహజమైన సుఖదుఃఖాలకు అతీతుడు కానట్టు వ్యవహరిస్తాడు. భరతునికి రాజధర్మం ఉపదేశిస్తాడు. వాలితో ధర్మ సూక్ష్మాలు గురించి చర్చిస్తాడు. రావణుడు సీతను అపహరిస్తే సామాన్య మానవునిలా రోదిస్తాడు. ధర్మం విషయంలో స్థిర చిత్తునిగా చివరి వరకు సాక్షాత్కరిస్తాడు. అదే అతని అసలైన గుణం.

సీతమ్మ ఒకసారి ఆవేశకావేశాలకు లోనైన సామాన్య స్త్రీ వలె, మరొక సందర్భంలో బేలగా, రావణుని తృణీకరించిన మహాశక్తిగా దర్శనమిస్తుంది. ఎన్ని రకాలుగా కనిపించినప్పటికీ ఆమె ధీరోదాత్తత.

సీతమ్మలాగే తార,మండోదరి కూడా ధర్మ వేత్తలుగా, విచక్షణ జ్ఞానం ఉన్న వారిగా దర్శనమిస్తారు. మండోదరికి సీతమ్మలో ఉన్న సద్గుణాలు, సౌందర్యం సమానంగా ఉన్నాయి. అందుకే మండోదరిని చూసి హనుమంతుడు ఒక సందర్భంలో ఈమెయే సీతమ్మ అని భ్రమపడ్డాడు. రామాయణంలో చాలా స్త్రీ పాత్రలు విశిష్టమైనవి. పురుషులతో సమానమైన ప్రతిపత్తిని కలిగి ఉన్నాయి.

అలాగే రాక్షసులు అంటే ఏమీ తెలియని మూర్ఖులు కాదు. వారి ప్రవృత్తి ధర్మ వ్యతిరిక్తమైన పనులను చేసేందుకు ప్రేరేపిస్తుంది. కుంభకర్ణుడు క్రూరుడే. కానీ రావణునికి ధర్మబోధ చేస్తాడు. ప్రతినాయకుడైన రావణుడు రామునికి దీటైన తేజోవంతుడే కానీ అధర్మ ప్రవృత్తి వదిలితే ఇంద్రుడంతటివాడు.

అందుకే వాల్మీకి మహర్షి రామాయణానికి మరో రెండు పేర్లు కూడా సూచించాడు. సీతాయాః చరితమ్, పౌలస్త్యవధ అని. అంటే రాముడు,సీత, రావణుడు ఈ ముగ్గురి కథయే రామాయణం.

ఈ మహాకావ్యం ఇంత లోకప్రియం అవటానికి, జనాదరణ పొందటానికి ప్రధానమైన కారణం మొదటి నుంచి చివరి వరకు పాత్రల మధ్య సంభాషణ చాతుర్యం, ప్రతి ఘట్టంలోనూ ఆయా వ్యక్తుల మానసిక స్థితి సవిస్తరంగా మాట్లాడించటం. అందువల్లనే ఆయా సంఘటనలను ప్రత్యక్షంగా చూస్తున్న అనుభూతి కలుగుతుంది. అలా నడిపించగల మనోనేత్రం, భావనాశక్తి వాల్మీకి మహర్షి సొంతం. అందుకే రామాయణం ఒక రసామృత తరంగిణి. ఆ రసతరంగిణిలో విచిత్రమైన మానవ మనోభావ లహరీ విలాసాలను సహృదయులు మనోనేత్రాలతో తిలకించి ఆనంద పారవశ్యాన్ని పొందుతుంటారు.

రాముని మహనీయతను ప్రతిపాదించే వాక్యమే 'రామో విగ్రహవాన్ ధర్మః'.

ధర్మస్వరూపాన్ని తెలుసుకోవటానికి, అనుసరించటానికి, అనువర్తింప చేసుకోవటానికి భారతీయ సాహిత్యంలో ఆదికావ్యమైన రామాయణం మనకు ఆధారంగా నిలుస్తోంది.

**వందే వాల్మీకి కోకిలమ్.**


## మిషన్ లెర్నింగ్ మెలుకువలు తెలుసుకోండి

**06.04.22 (మీడియాసెల్)** మిషన్ లెర్నింగ్ తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, మిషన్ లెర్నింగ్ మెలుకువలను తెలుసుకోవాలని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బుధవారం నేషనల్ సెమినార్ ను నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో "మిషన్ లెర్నింగ్ టెక్నిక్స్ ఫర్ ఇమేజ్ ప్రోసెసింగ్" అనే అంశంపై జరిగిన ఈ నేషనల్ సెమినార్ కు ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, అధ్యక్షులు ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, ప్రధానవక్త ఎన్.ఐ.టి. వరంగల్ సహాచార్యులు డా.రవికుమార్ జాటోత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ మాట్లాడుతూ మిషన్ లెర్నింగ్ మెలుకువలు మరియు కోడింగ్ పై అవగాహన పెంచుకోవాలని తెలియజేసారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంజనీరింగ్ విద్యార్థులు అలవర్చుకోవాలని చెప్పారు. తరువాత టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. ప్రధాన వక్తగా విచ్చేసిన అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్.ఐ.టి. వరంగల్ డా.రవి కుమార్ జాటోత్ మిషన్ లెర్నింగ్ పై పట్టు సాధించడం ద్వారా ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇమేజ్ కంప్రేషన్ ను చేయవచ్చునని, గణిత సమస్యలను పరిష్కరించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గా ఈసిఈ కోర్స్ కోఆర్డినేటర్ బి.సుధాకిరణ్, కోకన్వీనర్స్ గా ఎ.విజయదుర్గ, బి.కృష్ణ, బి.యానీకెజియా, పి.వెంకటరత్నం మరియు స్టూడెంట్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ టి.అశోక్

## గూడెం క్యాంపస్‌లో జిప్యాట్ అవగాహన సదస్సు



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో ఈ ఏడాది జీప్యాట్ పరీక్ష రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం జీప్యాట్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫార్మసీ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు మొదటిసారి పరీక్షకు హాజరవుతున్న నేపథ్యంలో వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు చెందిన ప్రముఖ ఉపన్యాసకుడు డా. మోహన్ గాంధీ బొంతు అసోసియేట్ ప్రొఫెసర్ జి.పి.ఏ.టి. ఓరియంటేషన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మరియు పరీక్షకు హాజరవడంలో విద్యార్థులకు మెళకువలు మరియు నైపుణ్యాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య కొట్టి శ్రీరమేష్ ప్రిన్సిపాల్ ఎకెఎన్‌యు క్యాంపస్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. విభాగ అధ్యాపకులు డా. హీరా బట్టు, డా. లగు సురేంద్ర బాబు, శ్రీమతి లిఖిత, శ్రీ నిత్యానంద్ మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు.

## ప్రసన్నశ్రీకి అభినందనలు




2021 రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ గారిచే నారి పురస్కార్ అందుకున్న ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ అక్ను ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ ని సందర్శించారు. 19 లిపి లేని గిరిజన భాషలకు లిపిని అందించినందుకు గాను ఆమెకు 2021 పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ మాట్లాడుతూ "జీవితంలో ప్రతి ఒక్క దశలో ఏదో ఒకటి నేర్చుకోవాలనే తపన, అలాగే మనం చేసే పని నుండి ఏమీ ఆశించకూడదనే ఆలోచన విధానం, పొరుగువారికి సాయపడాలనే తత్వం తనకు ఈ పురస్కారాన్ని అందజేసిందని, ప్రతి ఒక్కరూ తన జీవితంలో మంచి భావాలతో పెరగాలని ఆ విధంగా ఉన్న ఒక్క ఈ జీవితాన్ని సార్ధకత చేసుకోవాలని" సిబ్బందికి మరియు విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా క్యాంపస్ కి విచ్చేసినందుకు క్యాంపస్ ప్రిన్సిపల్ డా. ఎం. కమల కుమారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పిదప సిబ్బంది ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ,డా.ఎమ్.పోచయ్య, సత్యనారాయణ బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం.ఎస్.ఎన్ క్యాంపస్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం





ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడలోని ఎన్.ఎస్. ఎస్ విభాగం ఆధ్వర్యంలో డా.ఎం. పొచయ్య అధ్యక్షతన సెట్ రాజ్ సీఈఓ డా.ఎం. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రపంచ ఆరోగ్యానికి సంబంధించి వివిధ రకాల వైరస్లు అలాగే ఆరోగ్య సూత్రాలు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు వి.శ్రీనివాసరావు డా. మధుకుమార్ బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వేచ్ఛ స్టూడెంట్ క్లబ్ కార్యక్రమాలు




స్వేచ్ఛ స్టూడెంట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి వారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ వద్ద కరెంట్ అఫైర్స్ పై బహిరంగ చర్చావేదికను నిర్వహిస్తున్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులలో జనరల్ విషయాలపై అవగాహన కల్పించడం కోసం అనేక అంశాలపై చర్చా కార్యక్రమాలు జరుగుతున్నాయి. శుక్రవారం సప్తమ చర్చా వేదిక కార్యక్రమంలో "శ్రీలంక ఆర్థిక సంక్షోభం – అక్కడి ప్రజలపై భారాలు" అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ క్లబ్ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.



# గూడెం క్యాంపస్‌కు బస్సు సౌకర్యం



జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న వీసీ

## బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన వీసీ







**06.04.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ కు బస్సు సౌకర్యాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రారంభించారు. తాడేపల్లిగూడెం క్యాంపస్ ను బుధవారం వీసీ సందర్శించి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ లో చాలా కాలంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా సౌకర్య సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఈ బస్సుల ద్వారా విద్యార్థులకు తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ నుండి ప్రతిరోజు క్యాంపస్ కు రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలోనే విశ్వవిద్యాలయం గూడెం క్యాంపస్ లో బిఫార్మసీ భవనం మరియు ఉమెన్ హాస్టల్ భవనాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఉన్నత విద్యా కేంద్రంగా క్యాంపస్ ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్న వనరులను,వసతులను పూర్తిస్థాయిలో విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. జెండాను ఊపి రెండు బస్సులను వీసీ ప్రారంభించారు. తర్వాత అధ్యాపకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు కేవలం విద్యనందించే కేంద్రాలుగా మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని, విశ్వజనీన ఆలోచనలను అందించే వేదికలుగా ఉండాలని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. స్టూడెంట్ సపోర్ట్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్ క్లబ్, ఇంటర్న్ షిప్స్, ప్రాజెక్ట్ లు మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి ఉన్నత ఉద్యోగ ఉపాధి అవకాశాలకు మార్గనిర్దేశం చేయాలన్నారు. అనంతరం తాడేపల్లిగూడెం క్యాంపస్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు వీసీని సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీ రమేష్, ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి విశ్వవిద్యాలయ ప్రాంగణ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.
























# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భౌగోళిక స్వరూపం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తీర్ణం:160205 చ. కి.మీ., రాష్ట్రం మొత్తం జనాభా నాలుగు కోట్ల 96 లక్షల పైచిలుకు,

**మొత్తం జిల్లాల సంఖ్య: 26,**

**మొత్తం రెవెన్యూ డివిజన్ల సంఖ్య: 72,**

**మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య: 21843,**

**మొత్తం మున్సిపల్ కార్పొరేషన్లు: 17,**

**మునిసిపాలిటీలు: 78,**

**నగర పంచాయతీలు :31,**

**శాసనసభ నియోజకవర్గాలు: 175,**

**శాసనమండలి సభ్యులు: 58,**

**లోక్ సభ సభ్యుల సంఖ్య: 25,**

**రాజ్యసభ సభ్యుల సంఖ్య:11**

**ఎంపీటీసీల సంఖ్య: 10,047,**

**జడ్పిటిసిల సంఖ్య:679,**

**మండలాల సంఖ్య: 679,**

**విస్తీర్ణంలో అతి పెద్ద జిల్లా:** ప్రకాశం, విస్తీర్ణంలో అతి చిన్న జిల్లా: పార్వతీపురం మన్యం, జనాభాలో అతిపెద్ద జిల్లా: నెల్లూరు(24 లక్షలు), జనాభాలో అతి చిన్న జిల్లా పార్వతీపురం మన్యం (9 లక్షలు),

**వ్యక్తుల పేర్లతో ఉన్న జిల్లాలు:** ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కడప, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, అన్నమయ్య జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లా,

**ప్రాంతం పేరుతో ఉన్న జిల్లాలు:** కోనసీమ జిల్లా, పల్నాడు జిల్లా.

**ఎక్కువ మండలాలు గల జిల్లాలు:** నెల్లూరు జిల్లా%ం% ప్రకాశం జిల్లా(38 మండలాలు).

**పూర్తి అర్బన్ జిల్లా:** విశాఖపట్నం, పూర్తి గ్రామీణ జిల్లా: పార్వతీపురం మన్యం

**జిల్లా పరిషత్తులు:** 13(న్యాయ పరంగా పదవీ కాలం పూర్తి అయ్యేవరకు మార్చడం సాధ్యపడదు)


**కొత్తగా ఏర్పడిన జిల్లాలు**

1.పార్వతీపురం మన్యం, 2.అనకాపల్లి, 3.అల్లూరి సీతారామరాజు, 4.కాకినాడ, 5. కోనసీమ, 6.ఏలూరు, 7. ఎన్టీఆర్, 8.బాపట్ల, 9.పల్నాడు, 10.తిరుపతి, 11.అన్నమయ్య, 12.నంద్యాల, 13. శ్రీసత్య సాయి

– డా.జోసెఫ్ స్టీఫెన్ కొమ్మర

సహాయాచార్య,అనూర్

కాకినాడ ప్రాంగణం




# భారత రాజ్యాంగ విశిష్టత

## ఏప్రిల్ 14, ఆర్టికల్ 14



అంబేద్కరా! రాజ్యాంగ పూర్ణుడా!!
తెలుపనా..
ఏప్రిల్ 14కి,
ఆర్టికల్ 14కి సహసంబంధం!
ఏప్రిల్ 14న జన్మించావు కుటుంబంలో
14వ సంతానమైనావు
ఏప్రిల్ 14న జన్మించిన నీవు ఆర్టికల్ 14ని
ప్రత్యేకంగా గుర్తించావు
ఏప్రిల్ 14న పుట్టిన నీవు
ఆర్టికల్ 14ని
రాజ్యాంగంలో పొందుపరిచావు
చట్టం ముందు అందరూ
సమానమే అన్నావు
ఆ చట్టంతో
అసమానతలను రూపుమాపావు
ఆర్టికల్ 14ని సాధించడానికి
అణువణువునా జీవితాంతం పరితపించావు
ఏప్రిల్ 14 నీ జన్మదినం దేశంలో పండుగదినం!
మీ పండుగ దినం మాకెందరికో పడిలేచిన కెరటం!!
మీ అసమాన ప్రతిభతో కూడిన ఆలోచనలు
ప్రపంచానికే ప్రభంజనం!!
మీ జన్మదినమైన ఏప్రిల్ 14 ని ఐక్యరాజ్యసమితియే విలువ కట్టింది కదా! ప్రపంచ విజ్ఞాన దినోత్సవమని పరిగణించి, ప్రకటించింది కదా!!
మన రాజ్యాంగానికి తలమానికంగా ఉన్నారని
ప్రపంచ రాజ్యాంగ నిపుణులచే
కొనియాడబడినారుకదా!!
అందుకే మీరు భౌతికంగా మా మధ్య లేకపోయినా
మీ అసమాన, మానవీయ ప్రతిభ, ప్రజ్ఞ, కృషి సమాజంలో
ఇంకా సజీవంగా సంచరిస్తూనే ఉంది.
మీ ఆత్మ సంఘంలో నలుమూలలా ప్రతి మనిషికి స్వేచ్ఛ,
సమానత్వం, సౌభ్రాత్రం, సామాజిక న్యాయాలు అందాలని ఉద్బోధిస్తోంది.
మీఆత్మ మమమ్మల్ని హెచ్చరిస్తోంది మీ చూపుడు వేలు ఇంకా మమ్మల్ని సూదై గుండెల్లో
గుచ్చుతోంది ఆత్మగౌరవం అమ్ముకోవద్దని...వెన్నుతట్టి మమ్ము వెంటాడుతుంది.
అందుకే మీ భావజాలం మాకెంతో ఇష్టం!! మాకెంతో ప్రోత్సాహం!!
జోహార్..!అంబేద్కరా!!జోహార్!!




– డా.పరగటి వెంకటేశ్వర్లు

సహాయాచార్య, సోషల్ వర్క్ విభాగం,అనూర్.

## నన్నయ ప్రాంగణాలలో..

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



రాజమహేంద్రవరం క్యాంపస్ లో జగ్జీవన్ రామ్ జయంతి దృశ్యం.

**05.04.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాలలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం క్యాంపస్ లో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, కాకినాడ క్యాంపస్ లో ప్రిన్సిపాల్ డా.ఎం. కమలకుమారి, తాడేపల్లిగూడెం క్యాంపస్ లో ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరమేష్ లు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాతల్లో బాబు జగ్జీవన్ రామ్ క్రియాశీలక పాత్ర నిర్వహించారని అన్నారు. ప్రపంచంలోనే 50 సంవత్సరాలు సుదీర్ఘంగా వివిధ మంత్రి పదవులను చేపట్టిన వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. ఈయన మహాత్మా గాంధీ స్ఫూర్తితో అహింసా తత్వాన్ని మరియు జాతీయ ఉద్యమంలో అప్పటికి బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో ఆల్ ఇండియా అణగారిన వర్గాల సమాఖ్య ఏర్పాటు చేసి దళిత వర్గాల అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. పారిశ్రామిక, రక్షణ, రైల్వే, అగ్రికల్చర్, కమ్యూనికేషన్ కేంద్ర మంత్రి పదవులు వంటి ఎన్నో బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధి కోసం సంస్కరణలు చేపట్టిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. జగజ్జీవన్ రామ్ లాంటి ధైర్యసాహసాలు ప్రతి ఒక్క విద్యార్థి సమాజ శ్రేయస్సు కోసం సమయానుకూలంగా అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



కాకినాడ క్యాంపస్ లో జగ్జీవన్ రామ్ జయంతి దృశ్యం.



తాడేపల్లిగూడెం లో జగ్జీవన్ రామ్ జయంతి దృశ్యం

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in